# స్కీములో చేరి చూడు


**వియోగి**

సుబ్బారావు ఆఫీసు ఫైళ్లు ముందేసుకుని కుస్తీ పడుతున్నాడు. మధ్యమధ్యలో కునికిపాట్లు పడుతున్నాడు. వంటింట్లో అప్పల నర్సమ్మ ఒంటరిగా వీరవిహారం చేస్తున్నది వంటమీద.

సీడి పాటికి సీడి భక్తిపాటలు పాడుకుంటున్నది....

ఫ్యాన్ల పాటికి ఫ్యాన్లు గదుల్లో తిరుగుతున్నాయి....

''ఒరే సుబ్రావు?'' అని భీకరంగా అరిచాడు అప్పారావు.



నిద్రమత్తు గాలికి ఎగిరిపోగా సుబ్రావు – 'ఎవరిదా రావణ శబ్దం' అని దృష్టి సారించాడు. నేరుగా గుమ్మంలో నిల్చున్నాడు ఆరడుగుల భారీ విగ్రహం.

''అరె అప్పిగా– నువ్వు ఎప్పుడొచ్చావు!'' ఆశ్చర్యంగా అడిగాడు.

''అలా వుంది మన తెలివి! నేను మంచోణ్ణి కాబట్టి సరిపోయింది. ఇంకోడైతే ఇంట్లో వున్న వస్తువుల్ని చంకన బెట్టుకుని చక్కగా దౌడు తీసేవాడు. పట్టపగలు తలుపులన్నీ తీసి నిద్రపోతుంటే– దొంగలకు స్వాగతం బోర్డు పెట్టినట్టే కదురా?'' అప్పారావు గంభీరంగా అన్నాడు.

''మా ఆవిడ ఇక్కడే వుండాలిగా?'' ఆవలిస్తూ అటూ ఇటూ చూశాడు.

''సరేలే మీ ఆవిడ వుందని నువ్వు – నువ్వు వున్నావని మీ ఆవిడ పోటీలు పడి నిద్రపోతుంటే దొంగలు లారీలు తెచ్చుకుని దోచుకుపోతారు'' హెచ్చరించాడు అప్పారావు ఎదురుగా కుర్చీలో సెటిలై పోతూ.

''ఏమేవ్! ఎవరొచ్చారో చూడు'' అంటూ ఓ గావు కేక పెట్టాడు లోపలికి.

అట్లకాడ పట్టుకుని అప్పల నరసమ్మ పి.టి ఉష లెవెల్లో పరుగెత్తుకుంటూ వచ్చింది.

''అప్పారావు అన్నయ్య గారా! హడలి చచ్చాను ఏవిటా గావుకేకలు! అక్కడ పోపు మాడిపోతున్నది...'' అంటూ మళ్లీ అదే లెవెల్లో వెనక్కి పరుగెత్తింది.

''ఏమేవ్! కాస్త కాఫీ వీడికిపట్రా!'' మళ్లీ గావు కేక పెట్టాడు సుబ్బారావు ఫైళ్లలోకి తల వంచుతూ ఉష్ట్రపక్షి లాగా.

''అంతేనా – ఆది వారం భోజనం సమయానికి వచ్చినా కాఫీ



## గిల్లికజ్జాలు

''నేను విక్రమ్ భట్‌తో కలిసి వుంటున్నానా లేదా అనే విషయం ఎవరికి చెప్పాల్సిన అవసరం లేదు. అది నా పర్సనల్ మేటర్. పత్రికలు ఎన్ని గాసిప్స్ రాసినా ఐ డోంట్ కేర్. బిపాసా బసు నా గురించి ఈమధ్య ఏదో పత్రికలో కామెంట్ చేసింది. తెరపై ఎవరు ఒళ్ళంతా చూపిస్తున్నారో అందరికీ తెలుసు. నాలాగా బిపాసా నటించలేదు. బిపాసా లాగా నేను ఎక్స్‌పోజ్ చేయలేను. ఎవరి టాలెంట్ వారిది. ఇక కరీనాతో గొడవల గురించి నేను మాట్లాడదలచుకోలేదు'' అంటోంది అమీషా. ఆమె విదేశాల్లో చదవడం వల్ల అహంకారమెక్కువని ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతోంది. అమీషా కూడా ప్రతి ఇంటర్వ్యూలోనూ తన డిగ్రీల గురించి చెప్పుకుంటూ వుంటుంది. ఏమైనా అమీషా నటించడం మానేసి ఈ గిల్లికజ్జాల్లోనే ఎక్కువ కాలం గడుపుతోంది.

నేత్రా–'' కసురుకున్నాడు అప్పారావు.

''ఆయనకి మాట్లాడ్డం రాదులెండి... మీ పుడ్డు ఈరోజు మా కొంపలో'' అంటూ పరుగెత్తుకు వచ్చి చెప్పింది అప్పల నరసమ్మ– ఈసారి ఆమె ''చేతిలో గరిటె లేదుగాని గలాసుంది మంచినీరు తీసుకోండి!''

''ఏమేవ్ మనిద్దరికీ చేసినట్లు కొంచెం కొంచెం చేస్తావేమో! ఓ సోలెడు బియ్యం కడిగిపెట్టు– అటక మీంచి ఆవకాయ జాడీ కిందకు దింపు! అప్పుడెప్పుడో సంవత్సరం క్రిందట మా వాళ్ళు పంపిన చిట్లం పొడి నీకు నచ్చలేదని దాచేశావుగా అది బయటకు తియ్యి– ఇవ్వాళ దాని అంతుచూద్దాం ... పెరుగులో నీళ్లు గుమ్మరించి మజ్జిగ చెయ్యి'' భార్యామణికి ఆఫీసులో పియ్యేకిచ్చినట్లు సూచనలు జారీ చేశాడు.

''చూడండి అన్నయ్యగారూ – మా ఆయనది ఒకటే చాదస్తం! మంది ఎక్కువొస్తే మజ్జిగ పల్చనవుతుందని నాకు తెలియదా! మీకు కాస్త తిండి పుష్టి ఎక్కువని నాకు తెలియదా– అందుకే ఆరుమంది తినే వంట చేసేస్తాను ఓ గంటలో!'' అప్పల నరసమ్మ గలాసు తీసుకుని మళ్లీ ఒలింపిక్సు ప్రాక్టీసులో పడింది.

''ఒరే మీరిద్దరూ – నేనొకడ్ని... ముగ్గురమేగా – ఆరుమందికి చేస్తానంటున్నది... ఎవరైనా చుట్టాలొచ్చారురా!'' అప్పారావుకు అర్థంగాక అడిగాడు.

''అదంతేలేవోయ్! ఇంతకీ ఏంటి యిలా తగలడ్డావు– ఊరకరారు మహాత్ములని మా బామ్మ అంటూ వుండేది'' విషయాన్ని బయటకు లాగడానికి ప్రయత్నించాడు.

''ఏముందీ – మనపాటికి మనం రాత్రింబవళ్లు పని చేసుకుంటున్నామా – ఒక ఆదివారం వుండదు– ఒక సెలవుదినం వుండదు... అయినా మనమేం సంపాదించాంరా?'' అప్పారావు ఆవేదనతో అడిగాడు.

''సంపాదనా పాడా– నెలాఖరుకు అప్పు చేయకపోతే ఆ నెల గొప్ప విజయం సాధించినట్లే!'' చెప్పాడు సుబ్బారావు

''కదా... ఇంత చదువుకుని – ఇన్నాళ్లూ సర్వీసులో మనం ఏం కట్టుకోలేదు – నిల్వ చేసుకోలేదు.... నిన్న గాక మొన్ననే ఆ శ్రీనివాసమూర్తి కారు కొట్టేశాడు తెల్సా!'' చెప్పాడు.

''శ్రీనివాసమూర్తి అంటే.... ఎవరబ్బా!'' ఆలోచనలో పడ్డాడు....

''అతనా? రకరకాల వ్యాపారాలు చేస్తుంటాడు– వాడు ...''

'' ఓ వాడా! అరే వాడికి తినడానికే తిండి సరిగా వుండదు– వాడికి కారు కావాలా? అసలు వాడికి ఆ ఆలోచనకే అర్హతలేదు– నువ్వు సరిగ్గా చూసి వుండవు. ఎవరో వాళ్లింటి ముందు కారు పార్కు చేస్తే – వాడిది అని అనుకొనుంటావు!'' తేలిగ్గా తీసి పారేశాడు.

''నాకందుకే మండేది... విషయం తెల్సుకోకుండా నేను నీ దగ్గరికి వచ్చాననుకున్నావా? వాడే నన్ను మీ ఇంటి దగ్గర డ్రాప్ చేసి వెళ్లింది– నువ్వు దీర్ఘనిద్రలో వుండి గమనించలేదు– '' అప్పారావు బల్లగుద్ది చెప్పాడు.

సుబ్బారావు ఉలిక్కిపడ్డాడు – నిటారుగా కూర్చున్నాడు – ఆశ్చర్యంగా చూశాడు .... చెవులు నిక్కబొడిచాడు...

''వారసుల్లేని బంధువులెవరైనా బకెట్టు తన్నేసి వాళ్ల ఆస్తివీడికి రాసి పైకి పోయారా?'' బుర్రగోక్కుంటూ అడిగాడు. అలాంటి వాళ్లు ఎవరైనా తన వైపు కాని – తనవైపు వైపుగాని ఉన్నారాని ఆలోచనలో పడ్డాడు – సుబ్రావు.

''ఎవరినీ హీనంగా చూడకు–నువ్వు ఘోరంగా నష్టపోతావు?''

ఇంతలో అప్పల నరసమ్మ మళ్లీ పరుగెత్తుకుంటూ వచ్చింది గలాసుతో ఈసారి దాంట్లో కాఫీ వుంది. అప్పారావుకు అందించింది కాఫీ.

''ఆయనంతే లేండి అన్నయ్యగారూ– తనకంటే అందరూ తెలివి తక్కువ వాళ్లనుకుంటాడు... నిజా

నికి ఆయనే అందరికంటే క్రిందిస్థాయిలో వుంది''

''భేష్! వేడి కాఫీ ఇచ్చావు - బుర్ర పని చేస్తుంది- అవునమ్మా చెల్లెమ్మా వీడికి కాఫీ పత్రా లేదు - నేను తాగుతుంటే అలా మిడిగుడ్లేసుకుని చూస్తూ వుండాలనా?'' చప్పరిస్తూ అడిగాడు అప్పారావు.

''అయ్యో! ఆయన ఆరోగ్యం చెడిపోవడం నాకిష్టంలేదు- మాకెవరున్నారు కనుక-?'' చెప్పింది ఆ గదిలోనే అటూ ఇటూ కుప్పిగంతులేస్తూ.

''అంటే - నా ఆరోగ్యం - చెడిపోయినా ఫర్వాలేదనా?'' అనుమానపడ్డాడు అప్పారావు ఆమె వంక, సుబ్బారావు వంక మార్చిమార్చి చూస్తూ.

''మీకేమండీ మీరు ఉక్కుపిండం?'' చెప్పింది...

''అప్పారావు - నీ గురించి నీకుతెలియదు గానీ- ఇప్పుడు లీటరు కాఫీ లాగించి - ఓ పదిని మిషాల్లో ఐదు కంచాలు లేపెయ్యగలవు. మళ్లీ మధ్యాహ్నానికి ఆకలి అంటూ టిఫెనుకు రెడీ అయిపోగలవు'' సుబ్బారావు చెప్పాడు జెలసీగా.

అది పొగడ్తో, తెగడ్తో అర్థం కాలేదు అప్పారావుకు.

''ఇంతకీ అన్నయ్యగారు ఆ శ్రీనివాసు కారు ఎలా కొన్నాడు చెప్పలేదు''అప్పల నరసమ్మ ఖాళీ గ్లాసు అందుకుంటూ అడిగింది.

''చెప్పనిస్తే గదా- ఇది లోపల పెట్టిరామ్మా' - చీమలు వస్తాయి''

అప్పల నరసమ్మ ఆ గలాసు తీసుకుని పరుగు పెట్టింది. మళ్లీ క్షణాల్లో వక్కపొడితో ప్రత్యక్షమయ్యింది. ఓ గుప్పిట వక్కపొడి నోట్లో వేసుకుని చెప్పడం మొదలెట్టాడు.

''వాడు ఎన్నో చిన్నా చితకా వ్యాపారాలు చేసి నష్టపోయాడు- తరచూ నిన్ను నన్ను కూడ అప్పు కోసం దేబిరిస్తూ వుండేవాడు - ఇప్పుడు వాడు నెట్ మార్కెటింగ్‌లో కింగ్ అయ్యాడు. అంటే వాడు ఓ కంపెనీలో ఓ స్కీములో చేరతాడు - తనకింద నలుగుర్ని చేరుస్తాడు- ఆ నలుగురు ఇంకో పదహారు మందిని చేరుస్తారు - ఆ నలుగురు ఇంకో పదహారు మందిని చేరుస్తారు- ఆ పదహారు మంది అరవై నాలుగు మందిని చేరుస్తారు. ఆ అరవై నాలుగు మంది రెండు వందల యాభై ఆరు మందిని చేరుస్తారు. వాళ్లు అందరూ కలిసి వెయ్యా ఇరవై నాలుగు మందిని చేరుస్తారు-'' చెబుతూ పోయాడు.

''మరి ఈయనకేం లాభం'' ఆవలించాడు సుబ్బారావు.

''వీళ్లందరూ చేసిందాని పైన ఇతనికి ఆరు నుంచి పదిరకాలుగా కమీషన్ వస్తుంది.... అలా సంపాదించిందే ఈ కారు-'' అంటూ లాభాల లెక్కలు వేసి చూపించాడు.

ఆ నెట్ మార్కెటింగ్ సంబంధించిన కాగితాలు తీసి వివరించడం మొదలెట్టాడు- కాగితం పెన్ను పట్టుకుని డయాగ్రమ్ వేశాడు... ఎబిసిడి అంటూ గీతలు గీశాడు... లాభం ఒకటి - రెండు - మూడు అంటూ రకరకాల ఉపయోగాలు వివరించాడు...

''ఇంతకీ వీళ్లు అమ్ముతున్న వస్తువు ఏంటిట?'' సుబ్బారావుకు సందేహం వచ్చింది.

''అమ్మేదేం లేదు... అందర్నీ చేర్పించుకు పోవడమే! చేరిన వాడు రెండు వేల అయిదొందలు కట్టాలి కంపెనీకి. కంపెనీ దాంలోంచి అతగాడి పైవాళ్లకు వాటాలు పంపిస్తుంది''

''ఇంతమందికి యిన్ని లాభాలు పంచి పెట్టాలంటే ఏదో ఒక వ్యాపారం చెయ్యాలి గదా- ఏ ప్రాడక్టూ లేకుండా కంపెనీకి లాభాలు ఎలా వస్తాయి- ఇంతమందిని ఎలా పోషిస్తాడు''

''ఒకే సుబ్బిగా నువ్వు నిత్యసందేహివి! అందుకే జీవితంలో పైకి రాలేదు మనకవన్నీ ఎందుకురా? వాడు మనకు ఎంతిస్తున్నాడు- మనం కంపెనీకి ఎంతిస్తున్నాం అని ఆలోచించాలి అంతేగాని అదెట్లా - ఇదెట్లా అంటూ కూర్చుంటే - నీ చుట్టు పక్కల వాళ్లు లక్షాధికారులై పోతుంటారు - మనం భిక్షాధికారులై పోతుంటాం-'' అంటూ క్లాసు తీసుకున్నాడు.

అంతా విని రామబాణం వదిలాడు సుబ్బారావు.

''ఒరే అప్పిగా! కంపెనీ బోర్డు తిప్పేస్తే ఎలా రా?''

**ఇప్పుడు వాడు నెట్ మార్కెటింగ్‌లో కింగ్ అయ్యాడు. అంటే వాడు ఓ కంపెనీలో ఓ స్కీములో చేరతాడు - తనకింద నలుగుర్ని చేరుస్తాడు- ఆ నలుగురు ఇంకో పదహారు మందిని చేరుస్తారు - ఆ నలుగురు ఇంకో పదహారు మందిని చేరుస్తారు- ఆ పదహారు మంది అరవె నాలుగుమందిని చేరుస్తారు. ఆ అరవె నాలుగుమంది రెండు వందల యాభై ఆరుమందిని చేరుస్తారు. వాళ్లు అందరూ కలిసి వెయ్యా ఇరవె నాలుగుమందిని చేరుస్తారు-'' చెబుతూ పోయాడు.**

అప్పారావు కాసేపు గిలగిల గింజుకున్నాడు- తరువాత తాపీగా చెప్పాడు. ''ఆఫ్టరాల్! నువ్వు కడుతున్నది ఎంత? రెండువేల అయిదొందలు- వాడు బోర్డు తిప్పేసేలోగా నువ్వు లక్షలు సంపాదించి వుంటావు- తిప్పినా నీకేం సమస్య?''

''ఇంతకీ అన్నయ్యగారూ- మనకు నలుగురు దొరకలేదనుకోండి - అప్పుడు మన డబ్బులు మనకి రావా?'' మీరు చెప్పినట్లు మనకింద తోక కదలకపోతే అంతా నష్టమేగా?'' అప్పల నరసమ్మ నిలదీసి అడిగింది.

''అందుకేగా సీనియర్లు వుంది... వాళ్లే ఆ స్థానాల్లో వాళ్ల కాండిడేట్లను వేస్తారు'' చెప్పాడు. ''తోకను ఊపుతారు''

''వాళ్లకేం లాభం మనకు సహాయం చేయడానికి?'' సుబ్బారావు

''గొలుసు బాబూ- గొలుసు- ఎక్కడ చైన్ లింకు తెగిపోయినా సీనియరుకు నష్టం వస్తుందిగా- అందుకని వాడే కాన్వాసు చేసి నీకు నలుగురు దొరక్కపోతే నీక్రింద వేస్తాడు.'' అంటూ అప్పారావు శ్రీనివాసమూర్తి గొప్పతనం వివరించాడు.

''కంపెనీ వాళ్లే ఆ మూర్తికి కారు ఇచ్చారన్నమాట?'' సుబ్బారావు చెప్పాడు.

''మాకీ విషయాలు తెలీనే తెలియవు?'' ఆశ్చర్యపోయింది అప్పల నర్సమ్మ.

''మరీ బావిలో కప్పల్లా అయిపోయాం - ఈ నెట్ మార్కెటింగ్‌లో మనం ఎందుకు పనికి వస్తాం- మన ఉద్యోగాలు ఎందుకు పనికొస్తాయి? ఒక్క సంవత్సరంలోనే ఐదారు లక్షలు సంపాదించుకోవచ్చు'' - అన్నాడు అప్పారావు

''అన్నయ్యగారూ భోజనానికి లేవండి-'' అప్పల నరసమ్మ మళ్లీ పరుగెట్టబోయింది.

''చెల్లెమ్మా- అన్నం ఎక్కడికీ పోదు- ముందు ఇది చెప్పమ్మా ఈ స్కీములో మీరు చేరతారా?'' అడిగాడు.

''అయ్యో! మాకు చేతకాదు-'' సుబ్బారావు చెప్పేశాడు.

''అన్నయ్యగారూ మాకయితే నలుగుర్ని చేర్చే తెలివితేటలు లేవు- కావాలంటే నేనొక్కదాన్ని చేరతా?'' అప్పలనర్సమ్మ ఆలోచనగా అంది.

''లాభంలేదు- కనీసం ఇద్దర్నన్నా చేరిస్తే- మిగతావాళ్లను మేం చూసుకుంటాము- చెప్పాడు - అప్పారావు ధీమాగా.

''ఏమేవ్! నువ్వు అటువంటి తప్పుడు ఆలోచనలు చెయ్యకు మనకు వ్యాపారం అచ్చిరాదు - ఆ పాపిష్టి డబ్బుమన కొద్దు'' సుబ్బారావు ఆవేశంతో కేకలేశాడు.

''దీనిలో పాపమేముందండీ.... నలుగుర్ని చేర్చలేని వాళ్ల డబ్బు ఎక్కడికి పోతుంది... వాళ్లకు నయాపైసా రాకపోతే చేర్పించిన వాళ్లను తిట్టుకోరూ?''

''సుబ్రావు! ముందు మనం కండీషను పెట్టేగదా చేర్పిస్తున్నది. పైగా మనవంతు కృషి చేస్తున్నాం - చేయలేకపోతే వాడి ఖర్మ! అయినా వాడు ఎందుకు చేరుతున్నాడు- సంపాదించుకుందామనేగా- వ్యాపారం అన్న తర్వాత ఆ మాత్రం రిస్కు తీసుకోవద్దా- '' అంటూ నచ్చజెప్పాడు - అప్పారావు.

మొత్తానికి ఓ గంట కష్టపడి ఒప్పించాడు.

అప్పల నరసమ్మ రెండువేల అయిదొందలు ఇచ్చి చేరిపోయింది. పండుగలకు పుట్టింటికి వెళ్లినప్పుడు వాళ్ల వాళ్లు యిచ్చినవి దాచిపెట్టుకున్న డబ్బులవి. సుబ్రావు అడిగినా ఇచ్చేది కాదు.


మీరిద్దర్ని చేర్పించండి ముందు- ఆ తరువాత నేను మీకింద ఇద్దర్ని చేర్పిస్తాను'' అని ప్రామిస్ చేశాడు అప్పారావు.

ఆ తర్వాత అప్పారావు వీరభోజనం చేశాడు.

అప్పల నర్సమ్మ పొరపాట్న వంట ఎక్కువ చేశానా- మిగిలితే ఏం చేయాలని దిగులు పడింది ప్రొద్దున- ఆ బాధ లేకుండా ఒక్క మెతుకు కాని గింజ కాని లేకుండా మొత్తం ఓ పట్టు పట్టేశాడు అప్పారావు.

''థాంక్స్! మళ్లీ త్వరలో కలుద్దాం!'' అని వెళ్లిపోయాడు.

''కారణజన్ముడు అప్పారావు!'' సుబ్బారావు




అన్నాడు అతను వెళ్లిపోగానే.

"ఏం మనల్ని ఉద్ధరిస్తాడనా ఈ నెట్టు మార్కెటింగ్ స్కీముల ద్వారా" అప్పల నర్సమ్మ అడిగింది.

"అదేమో కాని- వాడు కేవలం తినడానికే పుట్టాడు. రేపు తిండి దొరకదేమో అన్నంత ఆబగా అన్నీ తినేస్తాడు- సర్వ భక్షకుడు. " సుబ్బారావు చెప్పాడు.

"పాపం వాళ్లావిడ సరిగా వండిపెట్టదేమో!" అప్పల నరసమ్మ జాలి చూపింది.

"ఎవరైనా ఒకరోజంటే చేయగలరు- రోజూ చేయగలరా! రోజూ వాడు మనింటికొస్తానంటే నువ్వు చెయ్యగలవా?"

"వామ్మో! నేను పుట్టింటికి పారిపోతాను" భయపడింది ఆ ఊహకే.

అప్పారావు ఆధ్వర్యంలో స్కీములో చేరిపోయిన తర్వాత - అప్పల నరసమ్మ- సుబ్బారావులు నెట్ మార్కెటింగ్ రంగంలో ప్రవేశించారు. కనిపించిన వాళ్లకు ఆ స్కీము ఉపయోగాలు- వారికొచ్చే లాభాలు చెప్పారు.

చాలామంది వీళ్లని పిచ్చోళ్లను చూసినట్లు చూశారు.

"ఈ వయసులో యిదేం బుద్ధులయ్యా!

"సంపాదించింది చాల్లేదా? జీతం కాకుండా మళ్లీ యింకా సంపాదించాలా?"

"మీరు చేయవలసిన పనికాదు"

"చేరుతాం కాని ... మాకు డబ్బులు వెనక్కిరాకపోతే మీరు యిస్తారా?"

"అంతలాభాలు వచ్చేప్పుడు - ఇప్పుడు మేం కట్టాల్సింది మీరే కట్టండి- మా కొచ్చిందాంట్లో పట్టుకుని మిగతాది యివ్వండి"

ఇలా రకరకాలుగా ఆక్షేపణలు- వ్యాఖ్యానాలు రావడంతో- అప్పారావు - అప్పల నర్సమ్మల్లో ఉత్సాహం చప్పబడిపోయింది.

మొదట్లో ఉన్న కదన కుతూహలం తగ్గుతూ వచ్చింది.

అప్పారావు మటుకు "మీరు చేర్పించారా మీ లెగ్గులను" అంటూ ఫోన్లల్లో వెంటబడుతూ ఉండేవాడు.

"అరె! మా వల్ల కావడం లేదు. నువ్వే మావి కూడా చేర్పించు" అని ఓసారి సుబ్బారావు గట్టిగా చెప్పాడు.

"లేదు సుబ్రావు- కంపెనీ రూల్సు ఒప్పుకోవు- డబ్బులొస్తే నువ్వే తింటావు- నాకివ్వవు గదా- కష్టపడి సంపాదించినప్పుడే దానిలోని మజా తెలుస్తుంది- మనం ఇంట్లో కూర్చుంటే మన దగ్గరికి వచ్చి ఎవరు చేరతారు- తిరగాలి.... నేను ఎంత కష్టపడుతున్నానో?"

అప్పారావు చెప్పింది నిజమే! అతగాడు గాడిదలా కష్టపడుతున్నాడు- ఆఫీసుకు సెలవు పడేశాడు - ఓ జీపు తీసుకున్నాడు బాడుగకు- ఉదయం లేచింది మొదలు రాత్రి దాకా గ్రామాలకు గ్రామాలు తిరగడం మొదలెట్టాడు. కనిపించిన రైతులను, కూలీలను, బీదాబిక్కిలను తన వాక్చటిమతో చేర్పించాడు! ఎవరి దగ్గరైనా డబ్బులు లేకపోతే వడ్డీలకు తెచ్చికూడా యితనికిచ్చారు! తిండి లేదు నిద్రలేదు సరిగా.

ఈ విషయంలో అతనికి పైనుంచి వార్నింగులు కూడా వచ్చాయి- డ్యూటీ సరిగా చేయడంలేదని - సెలవులు ఎక్కువగా పెడుతున్నాడని.

లోకజ్ఞాని కాబట్టి పైవాళ్లను బుట్టలో పెట్టుకున్నాడు.

కాలం దొర్లిపోతున్నది.

అచిరకాలంలోనే అప్పారావుకు చాలా సన్మానాలు జరిగాయి. సూటు బూటు వచ్చింది.

ఓ పెద్ద ఫంక్షనులో మోటారు బైకు ప్రజెంటు చేశారు.

త్వరలోనే కారుకు కూడా అతనికి అర్హత వస్తున్నదని చెప్పారు.

అప్పారావు తనకు వచ్చిన చెక్కులు, వేలల్లో వున్న డబ్బుల చెక్కులు, సుబ్బారావుకు - అప్పల నరసమ్మకు చూపించాడు.

ఇతని బాధ పడలేక చివరికి తమ బంధువుల పేర్లతో ఇద్దరికి తామే డబ్బులు కట్టారు సుబ్బారావు దంపతులు.

"ఒరే అప్పారావు- రెండు లెగ్గులు వేశాం- మిగతా రెండు లెగ్గులు వేసి మా డబ్బులు మాకిప్పించు-" ఫోన్ చేసి చెప్పాడు - సుబ్బారావు.

"చూద్దాం - చూద్దాం - నే బిజీగా వున్నా!" అంటూ ఫోన్ పెట్టేశాడు అప్పారావు.

కొన్నిరోజులు - వారాలయినా అప్పారావు కనిపించలేదు.

ఓ రోజు పేపరులో ఓ వార్త చదివాడు సుబ్బారావు.

ఫలానా నెట్‌వర్క్ ఎం.డి పలాయనం... ఆఫీసు మూత... దానిలో చేరిన సభ్యులు ఆగ్రహావేశాలతో ఆఫీసును ధ్వంసం చేశారు.

"ఏమేవ్! కొంప మునిగింది... మనం కట్టిన డబ్బు ఏట్లో పోసినట్లయింది. ఆ కంపెనీ దివాలా తీసిందట!" కంగారుగా చెప్పాడు.

పరుగెడుతూ వచ్చిన అప్పల నరసమ్మ యింకా కంగారు పడిపోయింది-"అరె! అన్నయ్యగారికి ఫోన్ చెయ్యండి... ఏం చెబుతాడో?" సుబ్బారావు ట్రై చేశాడు- ఫోన్ ఎంగేజ్ సౌండ్. ఎంతోసేపు ప్రయత్నించాడు- ఎవరూ ఎత్తలేదు.

బండితీసుకుని అప్పారావింటికి వచ్చారు ఇద్దరూ. అప్పటికే అక్కడ జనం గుంపులు గుంపులుగా చేరి వున్నారు కోపంతో.

అప్పారావు భార్య సమాధానం చెప్పలేక సతమతమవుతోంది. పోలీసులు కూడా ప్రజల్ని ఆమె మీద సర్ది చెబుతున్నారు.

"నాకేం తెలుసండీ- ఆయన ఎక్కడికి పోయాడో- ఎప్పుడొస్తాడో?" అంటూ ఆమె అరుస్తున్నది.

పరిస్థితి చూసి గుండెలదిరి వెనక్కి తిరిగి వచ్చారు.

"అప్పారావు దొరకనీ వాడికత తేలుస్తా?" సుబ్బారావు భీష్మప్రతిజ్ఞ.

అప్పల నరసమ్మ- సుబ్బారావులు పోయిన డబ్బుల గురించి బాధపడ్తూ తమ అత్యాశను తిట్టుకుంటూ కూర్చున్నారు.

ఓ రాత్రి ఫైళ్లు రాసుకుంటున్న సుబ్బారావుకు అటకలపైన చప్పుడైతే టార్చిలైటు వేసి చూసి కొయ్యబారిపోయాడు. అప్పారావు పవళించి వున్నాడు.

"ఒరే అప్పిగా నువ్వెప్పుడొచ్చావు?" కోపంగా అరిచాడు.

"బాబ్బాబు- చిన్నగా మాట్లాడు- నేను ఇక్కడున్నానని ఎవరైనా పసిగడితే నా ప్రాణానికే ముప్పు" ఏడ్చాడు అప్పారావు.

అప్పల నరసమ్మ - సుబ్బారావులు క్లాసులు విడివిడిగా- జంటగా తీసుకున్నారు.

"ఒరే! మీ డబ్బులంటే యివ్వగలను కానీ అందరివీ యివ్వాలంటే నా ఆస్తులు అమ్మినా సరిపోవురా- ఇవ్వాళో రేపో ట్రాన్స్‌ఫర్ ఆర్డర్లు వస్తాయి- అవి తీసుకుని ఊరు వదిలి పారిపోతాను. బుద్ధి వుంటే మళ్లీ ఈ జన్మలో ఈ నెట్ మార్కెటింగ్‌లో దిగను." అప్పారావు చెప్పాడు.

"అప్పనంగా డబ్బులొస్తాయని ఆశపడితే మొదటికే మోసం జరుగుతుందిరా అప్పిగా" చెప్పాడు సుబ్బారావు.

★